క్లుప్తంగా

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

● పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి



శిబిరాన్ని పరిశీలిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి

కనిగిరి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోలవరం సచివాలయం పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బ్రహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్షను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నారాయణరెడ్డి, బ్రహ్మారెడ్డి, గోవిందారెడ్డి, వైస్ సర్పంచ్ సంగు కృష్ణారెడ్డి, మిట్టా రమేష్‌రెడ్డి సంగటి మహేంద్రరెడ్డి, ఎంపీడీఓ ఆఫీస్ ఏఓ ఫ్రాన్సిస్‌బాబు, పంచాయతీ కార్యదర్శి పాశం నాగరాజు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

పొన్నలూరు: గ్రామాల్లోని చిన్నారులకు పౌష్టికాహారం అందించి వారి ఎదుగుదలకు తల్లిదండ్రులు కృషి చేయాలని మహిళా పోలీస్ స్వర్ణలత పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ఏడేళ్ల లోపు చిన్నారులకు పాలు, గుడ్లతో పాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. క్రమం తప్పకుండా ప్రతి నెలా చిన్నారుల ఎత్తులు, బరువులు తీయించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వై.మంజుల, కె.అనూరాధ, పి.మధురవాణి, గౌసియాబేగం పాల్గొన్నారు.

జరుగుమల్లిలో ఇసుక రీచ్‌ల తనిఖీ

జరుగుమల్లి: మండల కేంద్రం జరుగుమల్లి గ్రామం వెంబడి ఉన్న పాలేరు వాగులో ఇసుక రీచ్‌ల తనిఖీలను పలు శాఖల అధికారులు శనివారం చేపట్టారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ జేడీ టీమ్ మైన్స్, సెబ్ శాఖల అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. తనిఖీల విషయమై సెబ్ అధికారులను వివరణ కోరగా సాధారణ తనిఖీల్లో భాగమేనని సెబ్ ఎస్‌ఐ తెలిపారు. ఇసుక రీచ్‌ల తనిఖీల్లో జేడీ టీమ్ సీఐ వంశీధర్, మైన్స్ డీఎస్పీ తిరుపతిరరావు, సబ్ ఎస్‌ఐ దయాకర్, డీటీఎఫ్ ఎస్‌ఐ శ్రీనివాసలు, స్థానిక వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పాఠశాలలే దేవాలయాలు.. విద్యార్థులే దేవుళ్లు



మాట్లాడుతున్న ఎంఈవో బాలాజీ

టంగుటూరు: ఉపాధ్యాయులకు పాఠశాలలే దేవాలయాలని, విద్యార్థులే దేవుళ్లని మండల విద్యాధికారి–2 తన్నీరు బాలాజీ అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో విద్యాధికారి -1 అధ్యక్షతన మండలంలోని ప్రధానోపాధ్యాయులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచాలని, గుణాత్మక విద్య అభ్యసించాలని, మధ్యలో బడి మానివేసిన విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో సరైన సాంకేతిక విద్య అందించి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రికార్డులు, రిజిస్టర్లు ఎలా నిర్వహించాలో వివరించారు. ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు జోషి, సభ్యులు శ్రీనివాసు, శ్రీహరి, శ్రీనివాసచారి, బాలకృష్ణ పాల్గొన్నారు.

గ్రంథాలయం పన్ను చెల్లించాలి

కొండపి (సింగరాయకొండ): మండలంలోని గ్రామ పంచాయతీల నుంచి శాఖా గ్రంథాలయానికి రావాల్సిన గ్రంథాలయ పన్ను త్వరగా జమయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు ఎంపీడీఓ రమణమూర్తికి వినతిపత్రం అందజేశారు. కొండపి ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం కోటేశ్వరరావు ఆయన్ను కలిసారు. దీనిపై ఎంపీడీఓ సానుకూలంగా స్పందించినట్లు కోటేశ్వరరావు వివరించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

సీఎస్‌పురం (పామూరు): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని వైఎస్సార్ సీపీ నాయకుడు పందిళ్ల యల్లయ్య, సర్పంచ్ నాగమణి అన్నారు. మండలంలోని పెదరాజుపాలెంలో శనివారం జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన దనెంకుట నడిపి పుల్లయ్య అనారోగ్యం పాలై శస్త్ర చికిత్స చేయించుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా బాధితునికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగం వెంకటస్వామి, ఉపసర్పంచ్ దనేంకుల గంగమ్మ, నాగార్జున, ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే ప్రభుత్వ వైద్యం

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



జమ్ములపాలెంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న అశోక్‌బాబు



కూటాగుండ్ల శిబిరంలో వైద్య పరీక్షలు



పొన్నలూరు: కె.అగ్రహారంలో..

కనిగిరి రూరల్: ప్రతి గ్రామంలో ఇంటి ముంగిటకే ప్రభుత్వ వైద్యం చేరువ చేయడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలం మురగమ్మి, మార్లెళ్ల పంచాయతీల్లోని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపవరపు బొర్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్షా పథకం పేదల పాలిట వరమన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద నాలుగేళ్లలో 8,845 కోట్లతో కోటి 30లక్షల కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించినట్లు చెప్పారు. శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుదర్శన్, ఓకేరెడ్డి, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు జయరామిరెడ్డి, మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు సుబ్బరత్తమ్మ, పరిమి వెంకట్రావ్, ఎస్కే నజీర్, మోహన్‌రెడ్డి, దత్తాత్రేయరెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేష్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని తహసీల్దార్ ఆవుల సురేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. 3వ సచివాయం పరిధిలో శనివారం స్థానిక ఆల్ఫాఒలింపియాడ్‌స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్పంచ్ అల్లూరి రాగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో కార్పొరేట్ వైద్యసేవలు పేదల ఇంటివద్దకే వచ్చాయన్నారు. శిబిరంలో డాక్టర్‌లు హరిబాబు, రుబీనా, సాయిప్రసన్నకుమార్, కె.కవితలు 422 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, ఎంపీటీసీ షేక్.అబ్దుల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, శ్రీరాం శ్రీను, గోవిందయ్య, బాలిరెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, జిలానీ, సూరిపోగు మాల్యాద్రి, వంకేశ్వరం నాగవాణి, చినహాజీ, రత్నకుమార్, ఎంపీటీ నాయబ్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ప్రజల చెంతకే ఆరోగ్య సేవలు వచ్చాయని ఎంపీడీఓ కె. లలిత, సర్పంచ్ గాలం రామ క్రిష్ణ అన్నారు. మండల పరిధిలోని కూటాగుండ్ల సచివాలయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ప్రజల వద్దకే వైద్య సేవలు వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరు చక్కాగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోగులకు మందుల కిట్లను పంపిణీ చేశారు. శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ ఎస్. హరిబాబు, ఎంపీడీఓ కె.లలిత, వీఓఆర్టీ షేక్ షరీఫ్, సర్పంచ్ గాలం రామక్రిష్ణ, కార్యదర్శి శ్రాణ సంధ్యాలు, మెడికల్ అధికారి మూరక ప్రతాపరెడ్డి, డాక్టర్లు హనుమాన్ సందీప్ దార్ల, హోనియా ద్యూతీ, భరత్, పి.శ్రీనివాసులరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశాలు,అంగన్‌వాడీలు పాల్గొన్నారు..

సీఎస్‌పురం (పామూరు): పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సులక్ష లక్ష్యమని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పలపాడులో శనివారం తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యశిబిరాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ, వైస్‌ఎంపీపీలు మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యాన్ని పేదల దరిచేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈసందర్భంగా డాక్టర్ హోమద్యుతి, మహేష్‌లు 347 మందికి వైద్యం అందించగా వారికి జడ్పీటీసీ, వైస్‌ఎంపీపీ, తహసీల్దార్, ఎంపీడీఓ మెడికల్ కిట్‌లను అందజేశారు. అనంతరం పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. సర్పంచ్ వై.ప్రవీణ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ జి.రమ్య, పార్టీ యూత్ మండల అధ్యక్షు మేడెబోయిన అటీలయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, బొర్రాజు రమణయ్య, భానుతేజ, పుల్లయ్య, పెద్దయ్య, ఏయంసీ డైరెక్టర్ ఇండ్ల బాలయ్య పాల్గొన్నారు.

వెలిగండ్ల: రాష్ట్రంలోని పేదలందరికీ మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్యసేవల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తుందని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. మండలంలోని హుస్సేన్‌పురంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుకుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యశిబిరం పనితీరును పర్యవేక్షించారు. బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచులు దద్దాల మంజుబార్గవి, చిలకల కోటేశ్వరమ్మ, ఎంపీటీసీ డి.జనార్దన్‌రెడ్డి, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

● వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

మర్రిపూడి: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని తంగెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. గ్రామ స్థాయిలో జగనన్న సురక్ష పేరుతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి స్పెషలిష్టు వైద్యులతో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి అవసరమైతే చికిత్స చేయిస్తామని చెప్పారు. వైద్యాధికారులు ప్రీతి, దివ్య, కీర్తిశ్రీ, షాహీద, సాయి, రుచిత ఆధ్వర్యంలో 520 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీడీఓ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎన్.సుదీపా, సర్పంచ్ ఎస్కే గౌబ్బూరి నర్సమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డాలి మల్లికార్జున, గృహసారథులు, గ్రామ కన్వీనర్ పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని నిర్వహిస్తున్నారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని జమ్ములపాలెం సచివాలయం పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వరికూటి మాట్లాడుతూ ఇంటి వద్దకే వచ్చి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఆరోగ్య సమస్య ఉంటే జగనన్న సురక్షలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఇలా దేశంలోనే ఏ ముఖ్యమంత్రీ చయడం లేదని ప్రజలకు వివరించారు. 372 మందికి వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వరికూటి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ మల్లీశ్వరి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన చిన్నారుల పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలించి శిశువులకు అంగన్‌వాడీలో పలు రకాల పౌష్టికాహాన్ని రుచి చూశారు. ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, వైద్యులు ప్రసాద్‌బాబు, దివ్య శ్రీ, ప్రదీప్ కుమార్, గౌతమ్, సీహెచ్వో మాతయ్య పాల్గొన్నారు.

పొన్నలూరులో...

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని కె.అగ్రహారం గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు రాగా డాక్టర్లు ఆరోగ్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, పీహెచ్‌సీ డాక్టర్లు కీర్తి, కల్పన, కృష్ణచైతన్య, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు ఎస్కే చినమస్తాన్, మార్తాల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్



ఉప్పలపాడులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు



తంగెళ్లలో మాట్లాడుతున్న కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



హుస్సేన్‌పురంలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవనలో శనివారం 'ఎందుకు ఆంధ్రకు వైఎస్ జగన్ కావాలి అనే కార్యక్రమంపై పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల, కార్యకర్తల, గృహ సారథులతో సమావేశం పీసీపల్లి మండలంలో జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు గోపవరపు బొర్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న సురక్షా, జగనన్న ఆరోగ్య రక్షా వంటి పథకాలను అమలు చేస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు వివరించారు. కరోనా కష్ట కాలంలో సైతం నవరత్నాల సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలను ఆదుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు.

టీడీపీ పాలన మొత్తం దోచుకోవడమే

టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో.. పంచుకో తప్పా ప్రజలకు చేసింది శూన్యమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. టీడీపీ హయాంలో కేవలం పచ్చచొక్కాల వారికే పథకాలు అందేవన్నారు. మండంలోని అన్ని సచివాలయాల్లో 30 రోజుల్లో ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, గృహ సారథులంతా సమిష్టిగా కలిసి తిరగాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీ కాంతంరెడ్డి, ఎంపీపీ అత్యాల జఫన్య, రంగనాయకులరెడ్డి, జయరామిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శన్, దత్తాత్రేయ, మోహన్‌రెడ్డి, డీ మహేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: త్వరలో రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో మెజార్టీ రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శనివారం పామూరు మండలం మోపాడు, లక్ష్మీ నర్సాపురం పంచాయతీల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, గృహసారథులు సమన్వయంతో పని చేయాలన్నారు. బూత్ స్థాయిలో ఓటర్ల చేర్పులు, మార్పులపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలన్నారు. సమష్టిగా కలిసి పనిచేసినప్పుడు అత్యధిక మెజార్టీ సాధ్యమవుతుందని తెలిపారు.

జాగ్రత్తలు పాటించాలి

కొండపి (సింగరాయకొండ): రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్‌ఐ వైవీ రమణయ్య మహిళా కూలీలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణపై శనివారం ఉదయం మహిళా కూలీలకు, ట్రాక్టరు, ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పొన్నలూరు: వాహనదారులు, ప్రయాణికులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని ఎస్‌ఐ దాసరి రాజారావు పేర్కొన్నారు. 'నో యాక్సిడెంట్ డే' సందర్భంగా శనివారం పొన్నలూరు బస్టాండ్ సెంటర్‌లో వాహనదారులకు, ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏఎస్‌ఐ హఫీజ్, మహిళా పోలీస్ తస్లిమా పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం



మొక్కలు పరిశీలిస్తున్న వ్యవసాయ సిబ్బంది

టంగుటూరు: ప్రకృతి వ్యవసాయంతో పండించే ఆకుకూరలు, కూరగాయలు సంవత్సరం పొడవునా ఆదాయం, ఆరోగ్యం ఇస్తాయని యూనిట్ ఇన్‌చార్జి వెంకట్రావు అన్నారు. మండలంలోని ఎం.నిడమానూరులో పిడుగురాళ్ల శ్రీనివాసులు పొలంలో 10 సెంట్ల విస్తీర్ణంలో ఎనీ టైమ్ మనీ మోడలు ప్రకృతి వ్యవసాయం మొక్కలు శనివారం నాటారు. 30 రకాల కూరగాయలు, ఆకుకూరలు విత్తనాలతో ఏటీఎం మోడల్ చేసే ముందు ఘన జీవామృతం వేసి విత్తనాలు నాటారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాషిణి, ఏల్చూ విజయలక్ష్మి, ఐసీఆర్పీ శృతి, మరియమ్మ, హరిత పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం



పెద్దగొల్లపల్లిలో లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

హనుమంతునిపాడు: సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. హనుమంతునిపాడు మండలంలోని పెద్దగొల్లపల్లిలో శనివారం గ్రామ కన్వీనర్ దేవిరెడ్డి శంఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందజేశారు. నాలుగేళ్లలో వైఎస్సార్ సీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలో ఏమైన సమస్యలున్నాయా? అని అడిగారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తూ ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికలో ప్రతి అక్క చెల్లెమ్మలు ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలన్నారు. చంద్రబాబు అధికారం కోసం కుయుక్తులు పన్నుతున్నారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. చంద్రబాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సర్పంచ్ నక్కా అరుణ, రుద్రపాటి శోభ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, మండల మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాల బేబి, సచివాలయ కన్వీనర్ మద్దితిరుపతయ్య, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు చెక్కారాము, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షులు గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, ఉప సర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, నాయకులు పి.శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మండల పరిషత్ సమావేశ హాలు ప్రారంభం

పామూరు: మండల పరిషత్ సమావేశ హాలు మరమ్మతులకు గురి కాగా ఇటీవల రూ.2.50 లక్షల నిధులతో ఆధునికీకరించారు. ఈసందర్భంగా శనివారం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆధునికీకరించిన సమావేశ హాలును ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో మండల పరిషత్ కార్యాలయ సముదాయంలోని అన్ని విభాగాల గదులను పూర్తిగా ఆదునికీకరిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మెడబలిమి గురవయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సమష్టిగా ముందుకు సాగుదాం



మాట్లాడుతున్న ఎంపీపీ గంగసాని లక్ష్మి

పామూరు: మండల అభివృద్ధే లక్ష్యంగా అందరూ సమష్టిగా కృషి చేద్దామని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశహాలులో శనివారం ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీలు అనితారెడ్డి, ఆకుపాటి వెంకటేష్, షేక్‌అబ్దుల్, గట్లా శివకుమారి, కందుల శ్రీనివాసరెడ్డిలు నాడు–నేడు పనులు వేగవంతం చేయించాలన్నారు. మోపాడు గంగానగర్ అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన సరకులు కార్యకర్త కేంద్రంలో పెట్టకుండా ఇంటివద్ద పెట్టుకుంటున్నారని, సమయపాలన పాటించడంలేదని జెడ్పీటీసీ సుబ్బయ్య పేర్కొన్నారు. ఈక్రాప్ నమోదుకు సంబంధించి ఇప్పటివరకు నమోదైన జాబితాలను సర్పంచ్, ఎంపీటీసీలకు ఇవ్వాలని ఎవ్వరివైనా నమోదుకాకపోతే వెంటనే ఈక్రాప్ నమోదు చేయించాలన్నారు. గతంలో కంబాలదిన్నె, వగ్గంపల్లె, నిమ్మచెట్లపల్లె గ్రామాల్లో పంటనష్ట పరిహారంలో రైతులు నష్టపోయారని, రైతులకు వీఏఏలు అందుబాటులోఉంచి పంట సాగుచేసి ప్రతి ఒక్కరిచేత ఈక్రాప్ నమోదుచేయించాలని ఏఓ కంచం రాధకు సూచించారు. తూర్పుకోడిగుడ్లపాడు, పోతవరంకు సంబంధించి శ్మశానాలకు దారి లేదని దారిసౌకర్యం కల్పించాలని, కోరగా తహసీల్దార్ మాట్లాడుతూ త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. గృహనిర్మాణాల బిల్లులపై పలువురు ప్రశ్నించగా నిర్మాణాలు త్వరితగిన పూర్తిచేస్తే వెంటనే బిల్లులు మంజూరుచేస్తామని ఏఈ బి.రాజమోహన్ తెలిపారు. అనంతరం ఎంపీపీ లక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని తహసీల్దార్‌కు సూచించారు. తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకటసుజాత, ఈఓపీఆర్డీ కేవీఎల్.శ్రీనివాసరావు, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు సహకరించాలి

సింగరాయకొండ: సముద్రతీర ప్రాంత పరిరక్షణకు మత్స్యకారులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని రామాయపట్నం మెరైన్ సీఐ ఆర్‌ఎస్ కిషోర్‌కుమార్ అన్నారు. మండలంలోని పాకల బీచ్‌లో శనివారం సాయంత్రం ఈ నెల 10,11 తేదీల్లో నిర్వహించే సాగర్ కవచ్ కార్యక్రమంపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. మెరైన్ సీఐ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ దేశ భద్రతలో పోలీసులతో మత్స్యకారులు భాగస్వామ్యం కావాలన్నారు. తీరప్రాంత పరిరక్షణలో మత్స్యకారులు ప్రభుత్వానికి కళ్లు, చెవులు లాంటివారన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షించడంతో పాటు విదేశీ తీవ్రవాదులు సముద్ర మార్గం నుంచి దేశంలోకి ప్రవేశించకుండా మత్స్యకారులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. మెరైన్ ఎస్సైలు షేక్ మస్తాన్ షరీఫ్, పి. ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న ట్రక్కు

కనిగిరి రూరల్: ఆగి ఉన్న ఆటోను ట్రక్కు వాహనం ఢీకొట్టిన ఘటన శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కనిగిరి నుంచి పామూరు వైపు వెళ్తున్న ప్యాసింజర్ ఆటో అడ్డరోడ్డు సమీపంలో ప్రయాణికులను దించుతూ ఆగింది. ఈక్రమంలో పామూరు నుంచి వేగంగా కనిగిరి వైపు వస్తున్న ఎరువులమందు లోడ్ ఉన్న ట్రక్కు ఆటో .. ప్యాసింజర్ ఆటోను ఢీ కొట్టింది. దీంతో రెండు వాహనాలు బోల్తా పడ్డాయి. ఈ ఘటనలో ప్యాసింజర్ ఆటోలోని ఇద్దరికి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.